




APTEL/2015/65279

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24








సంపుటి :9 సంచిక : 212 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 07-01-2023 శనివారం పేజీలు :4 వెల : రూ.3/-



















# జగన్.. నువ్వు మీటింగ్ పెట్టలేదా? నీకో రూలు.. నాకో రూలా?: చంద్రబాబు



**కుప్పం :** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో తెదేపా అధినేత చంద్రబాబు పర్యటనకు పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారు. గుడిపల్లిలోని పార్టీ కార్యాలయానికి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు. పోలీసుల వైఖరిని నిరసిస్తూ స్థానిక బస్టాండ్ సమీపంలో రోడ్డుపైనే ఆయన బైఠాయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ సీఎం జగన్, పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల వాళ్లు గుడిపల్లికి రాకుండా మూడు మార్గాల్లో అడ్డుకోవడమేంటని మండిపడ్డారు.

**పోలీసులు బానిసలుగా బతకొద్దు..**


"పోలీసులూ..ఏంటీ బానిసత్వం. మీరు బానిసలుగా బతకొద్దు. చట్టప్రకారం మీ విధులు నిర్వర్తించండి. ఇక్కడి నుంచి నన్ను తిరిగి పంపాలని చూస్తున్నారు.. కానీ నేను వెళ్లను. మిమ్మల్నే ఇక్కడి నుంచి పంపిస్తా. మిమ్మల్నే కాదు.. సైకో సీఎం, ఆయన పార్టీని శాశ్వతంగా భూస్థాపితం చేసే వరకు తెలుగు ప్రజల తరఫున పోరాడతా. నా గొంతు 5 కోట్ల మంది ప్రజలది. ఆ విషయాన్ని జగన్ గుర్తుపెట్టుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అరాచకాలకు తావులేదు.

**ప్రజలు తిరగబడితే ఏం చేస్తారు?**

నేను ప్రశ్నిస్తుంటే పోలీసు అధికారులు పారిపోతారా? సంబంధిత అధికారికి సిగ్గులేదా? చట్టాన్ని అమలు చేయకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రజలు తిరగబడితే ఏం చేయగలరు? పోలీసులు ఎక్కడుంటారు.. మీరు ఆకాశంలో తిరగాల్సి ఉంటుంది. ఎన్ని జైల్లు, పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి? ఎంతమంది ప్రజలను వాటిలో పెట్టగలరు? జీవో నంబర్ 1 చట్టవిరుద్ధమైనది. రాజమహేంద్రవరంలో సీఎం జగన్ మీటింగ్ పెట్టలేదా? రోడ్‌షో చేయలేదా? మీ పార్టీ నేతలు రోడ్డు షోలు నిర్వహించలేదా? జగన్.. సమాధానం చెప్పండి. నీకో రూలు.. నాకో రూలా? పోలీసులు అన్ని పార్టీలను సమానంగా చూస్తే ప్రజలు సహకరిస్తారు. చట్టాన్ని ఎవరు ఉల్లంఘించినా వారంతా దోషులే" అని చంద్రబాబు దుయ్యబట్టారు.

# శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం కోటా టికెట్లు ఈనెల 9న విడుదల

**తిరుమల :** శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం కోటా టికెట్లను జనవరి 9న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం ఒక ప్రకటనలో తెలిపింది. జనవరి 12 నుంచి 31 వరకు, ఫిబ్రవరి నెలకు సంబంధించిన రూ.300ల టికెట్ల కోటాను విడుదల చేస్తున్నట్టు టీటీడీ



వెల్లడించింది. ఈ మేరకు భక్తులు ఆన్‌లైన్ లో టికెట్లు బుక్ చేసుకోవాలని తెలిపింది. జనవరి 2 నుంచి 11 వరకు వైకుంఠ ఏకాదశి టికెట్లు జారీ చేయడంతో, ఈ నెల 12 నుంచి 31 వరకు శ్రీవారి ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లను 9వ తేదీన విడుదల చేస్తున్నామని తితిదే అధికారులు వివరించారు.

# మాజీ మంత్రి నారాయణకు సుప్రీంకోర్టులో ఊరట

**దిల్లీ :** పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో మాజీ మంత్రి నారాయణకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. బెయిల్ రద్దు చేయాలన్న ఏపీ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

గత ఏడాది ఏప్రిల్ 27న చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలం నెల్లేపల్లిలోని జడ్పీ హైస్కూల్ నుంచి పదోతరగతి ప్రశ్నపత్రం లీకైంది. వాట్సాప్ ద్వారా తెలుగు ప్రశ్నపత్రం బయటకు రావడంపై పోలీసులు కేసు నమోదు



చేశారు. ఈ కేసులో నారాయణ పాత్ర ఉన్నట్లు అప్పట్లో చిత్తూరు పోలీసులు వెల్లడించారు. నారాయణ విద్యాసంస్థల అధినేతగా 2014లోనే నారాయణ వైదొలిగారంటూ ఆయన తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఈ కేసుపై గత కొన్ని నెలలుగా జిల్లా కోర్టు, హైకోర్టుల్లోనూ విచారణ జరిగింది. ఇటీవల నారాయణ బెయిల్‌ను హైకోర్టు రద్దు చేయడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో బెయిల్ రద్దు విషయంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది.

# ఉగ్ర సంస్థగా 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్': కేంద్ర హోంశాఖ ప్రకటన

**జమ్మూకాశ్మీర్ :** జమ్మూకశ్మీర్‌లో లష్కరే తోయిబా డమ్మీ సంస్థగా పనిచేస్తున్న 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'(టీఆర్ఎఫ్)పై కేంద్ర హోంశాఖ చర్యలు చేపట్టింది. టీఆర్ఎఫ్‌ను నేడు ఉగ్రసంస్థగా ప్రకటించింది. యూఏపీఏ చట్టం కింద ఈ చర్యలను చేపట్టింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ వెలువరించింది. "లష్కరే పరోక్ష సంస్థ 2019 నుంచి కార్యకలాపాలు చేపట్టిన టీఆర్ఎఫ్ ఓ నిషేధిత ఉగ్రవాద సంస్థ. ఉగ్ర కార్యకలాపాల కోసం ఆన్‌లైన్ ద్వారా యువతను నియమించుకుంటోంది. ఉగ్ర కార్యకలాపాలపై ప్రచారం, నియామకాలు, పాక్ నుంచి ఉగ్రవాదుల చొరబాట్లు, ఆయుధ, మాదక ద్రవ్యాల అక్రమ




రవాణా వంటి వాటికి పాల్పడుతోంది. జమ్ము కశ్మీర్ ప్రజలు భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదంలో చేరేలా సామాజిక మాధ్యమాల వేదికగా టీఆర్ఎఫ్ ప్రభావితం చేస్తోంది. జమ్ముకశ్మీర్‌లోని అమాయక ప్రజలు, భద్రతా దళ సభ్యుల హత్యల పథక రచనకు సంబంధించి ఇప్పటికే టీఆర్ఎఫ్ సభ్యులు, అనుబంధ వర్గాలపై భారీ సంఖ్యలో కేసులు నమోదయ్యాయిహో" అని ఆ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పస్బన్–ఈ–అహ్లే–హదీస్ పేరుతో టీఆర్ఎఫ్‌ను వ్యవహరిస్తుంటారు.హొఇక టీఆర్ఎఫ్ కమాండర్ షేక్ సాజిద్ గుల్‌ను యూఏపీఏ చట్టం కింద ఉగ్రవాదిగా ప్రకటించింది. దేశ జాతీయ భద్రత, సార్వభౌమత్వానికి ఈ సంస్థ కార్యకలాపాలు ప్రమాదకరంగా పరిణమించాయని కేంద్రం పేర్కొంది.

కశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాజ్యాంగ ప్రతిపత్తిని తొలగించిన తొమ్మిది నెలల తర్వాత 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'(టిఆర్ఎఫ్) పేరు బయటకు వచ్చింది. 2020 ఏప్రిల్1వ తేదీన కుప్వారాలోని కెరాన్ ప్రాంతంలో మొదలైన ఎన్‌కౌంటర్ సందర్భంగా ఈ సంస్థను గుర్తించారు. టీఆర్ఎఫ్ తొలి తరం కేడర్‌లోని స్థానిక కశ్మీరీలను వాఘా సరిహద్దు మీదుగా పాక్‌కు రప్పించి అక్కడ శిక్షణ ఇచ్చింది. మరికొందరు యువకులను నియంత్రణ రేఖ నుంచి అక్రమంగా భారత్‌లోకి పంపింది. గతేడాది ఆగస్టులో టీఆర్ఎఫ్ అగ్రనాయకుడుహొఅబ్బాస్ షేక్‌ను భారత సైనిక దళాలు కశ్మీర్‌లో అంతమొందించాయి. స్పోర్ట్స్ వేర్ ధరించిన దళాలు అతడి స్థావరాన్ని చుట్టుముట్టి కాల్చి చంపాయి. ఇతను గత పదేళ్లుగా వివిధ ఉగ్ర సంస్థల్లో పనిచేశాడు. ఇతర సంస్థల్లో పనిచేసిన పలువురు ఉగ్రవాదులు ఇప్పుడు టీఆర్ఎఫ్‌లో కనిపిస్తున్నట్లు దళాలు పేర్కొన్నాయి. ఉగ్రదాడి మొత్తాన్ని బాడీ కెమెరాలతో చిత్రీకరిస్తారు. వీటిని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసి మరికొంత మంది యువకులను ఆకర్షిస్తారు.

# నర్సాపురం ఎంపీ రఘురామపై ఉన్న కేసుల వివరాలు ఇవ్వండి: ఏపీ హైకోర్టు




**(విన్యూస్, అమరావతి):** నర్సాపురం ఎంపీ రఘురామకృష్ణరాజుపై ఉన్న ఎఫ్ఐఆర్‌లు, రిజిస్టర్ కాని ఫిర్యాదుల వివరాలు ఇవ్వాలని హోంశాఖకు తాజాగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. చట్టపరంగా తనకున్న హక్కులను ఉపయోగించుకునేందుకు రఘురామకు అవకాశం ఉందని హైకోర్టు పేర్కొంది. తనపై ఉన్న కేసుల వివరాలను ఇవ్వాలని ఇప్పటికే రఘురామకృష్ణరాజు డీజీపీకి లేఖ రాశారు. వివరాలు ఇవ్వకపోవడంతో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున న్యాయవాది ఉమేష్‌చంద్ర వాదనలు వినిపించారు. నియోజకవర్గానికి వచ్చేందుకు అవకాశం ఇవ్వకుండా అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఉమేష్ చంద్ర వాదించారు. ప్రభుత్వం తరఫున హోమ్‌శాఖ న్యాయవాది వాదనలు వినిపించారు. ఉమేష్ చంద్ర వాదనలతో హైకోర్టు ఏకీభవించింది. రఘురామకృష్ణరాజుపై ఉన్న ఎఫ్ఐఆర్‌లు, రిజిస్టర్ కాకుండా ఉన్న ఫిర్యాదుల వివరాలు వెంటనే అందించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ ఆదేశించారు. కేసు విచారణ ఈనెల 19కి వాయిదా పడింది.

# ఐటీ పరిధిలో ఆట

ఆన్‌లైన్ గేమింగ్‌లో అతి పెద్ద మార్కెట్ అయిన మనం ఎట్టకేలకు కళ్ళు తెరిచి, కష్టనష్టాలను నియంత్రించే పనిలో పడ్డాం. ఆన్‌లైన్ గేమింగ్‌ను ఐటీ నిబంధనల కిందకు తెస్తూ, కొన్ని ముసాయిదా సవరణలను కేంద్ర ఐటీ శాఖ సోమవారం విడుదల చేసింది. ఆన్‌లైన్ గేమ్స్ అన్నీ భారత చట్టాలకు అనుగుణంగా ఉండేలా, వాడకందార్లకు హాని కలగకుండా కాపాడేందుకే ఈ చర్యలని సర్కారు మాట. ముసాయిదాలో స్వీయ నియంత్రణ వ్యవస్థను ప్రతిపాదించిన మంత్రి, భవిష్యత్తులో గేమింగ్ కంటెంట్‌ను సైతం నియంత్రించే అవకాశం ఉందని చెప్పడం గమనార్హం.

సాధారణంగా ఆన్‌లైన్ గేమింగ్ 3 రకాలు. ఒకటి –1990లలో వీడియో పార్లర్లలోని ఆటల్లాగా ఇప్పుడు ఆన్‌లైన్‌లో వ్యవస్థీకృతంగా ఆడే 'ఇ–స్పోర్ట్స్'. రెండోది – వేర్వేరు జట్లలోని నిజజీవిత ఆట గాళ్ళను ఒక జట్టుగా ఎంచుకొని, పాయింట్ల కోసం ఆన్‌లైన్‌లో ఆడే 'ఫ్యాంటసీ గేమ్స్'. మూడోది – మానసిక, శారీరక నైపుణ్యంపై, లేదంటే పాచికలాట లాంటి సంభావ్యతపై ఆధారపడ్డ ఆన్‌లైన్ సరదా ఆటలు. సంభావ్యతపై ఆధారపడ్డ ఆటల్ని డబ్బులకు ఆడితే జూదం. ఇదీ స్థూలమైన లెక్క. తాజా ప్రతిపాదనల్లో 'ఆన్‌లైన్ ఆట'ను నిర్వచించడమే కాక, ఆపరేటర్లు నియమ నిబంధనలన్నీ వాడకందారుకు ముందే చెప్పాలంటూ పారదర్శకతకు ప్రయత్నించడం బాగుంది. అలాగే ప్రమయం దాటి ఆడుతుంటే, అది ఓ వ్యసనంగా మారకుండా హెచ్చరిక సందేశాలు పంపాలనడమూ భేష్.

కేంద్ర చట్టం పరిధిలోకి ఆన్‌లైన్ ఆటల్ని తీసుకొస్తున్న పాలకుల చొరవను స్వాగతిస్తూనే, లోపా లనూ నిపుణులు వేలెత్తి చూపుతున్నారు. గతంలో ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ 'ఐటీ చట్టం–2000' పరిధిలోది కాదు. తాజాగా ఐటీ శాఖను ఆన్‌లైన్ గేమింగ్ చూసే కేంద్ర మంత్రిత్వ శాఖగా నియమించారు. అది జరిగిన వారానికే ఈ కొత్త ముసాయిదా సవరణలు తెచ్చారు. నిజానికి, ఆన్‌లైన్ గేమింగ్ ఏ శాఖ కిందకు వస్తుందనే పాలనాపరమైన స్పష్టత ఇవ్వడం వరకు ఓకే కానీ, ఆ అధికారాన్ని సదరు శాఖ వినియోగించాలంటే పార్లమెంట్‌లో చట్టం చేయాలి. ఆ పని చేయకుండానే ఐటీ చట్టం నియంత్రణ పరిధిలోకే ఆన్‌లైన్ గేమింగ్‌ను తెస్తూ, ఐటీ నిబంధనలు చెయ్యడం విడ్డూరం.హా

అలాగే, ఈ సరికొత్త ముసాయిదా సవరణలపై ఈ నెల 17 లోగా ప్రజలు సలహాలు, సూచనలి వ్వాలని కోరారు. కానీ, ఈ సంప్రతింపుల ప్రక్రియలో వచ్చిన అభిప్రాయాలను ప్రజా క్షేత్రంలో ఉంచట్లేదు. ఇటీవల 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్ –2022'లోనూ ఐటీ శాఖ ఇదే పని చేసింది. దీనివల్ల ఈ విధాన నిర్ణయంలో ప్రభుత్వ చర్యల పట్ల ప్రజల్లో ఏ మేరకు నమ్మకం ఉంటుం దంటే సందేహమే. ముందుగా ఎలాంటి చర్చ, శ్వేతపత్రం లేకుండానే, కనీసం ప్రభుత్వ ఆలోచన ఏమిటో చెప్పకుండానే కొత్త ముసాయిదా సవరణల్ని కేంద్రం తేవడం కొంత వివాదాస్పదమైంది.హా

భౌతికంగా అన్ని రకాల జూదం, పందాలపై దేశంలో గోవా, సిక్కిమ్, కేంద్రపాలిత డామన్ మినహా మిగతా రాష్ట్రాల్లో నిషేధం ఉంది. బ్రిటీష్ కాలపు బహిరంగ జూద చట్టం 1867 సహా, వివిధ రాష్ట్రాల చట్టాలున్నాయి. కొన్నిచోట్ల నైపుణ్య ఆధారిత ఆటలకూ షరతులున్నాయి. పాపులర్ ఆన్‌లైన్ ఆట లూడోలోనూ జూదం సాగుతోందని వివాదమైంది. ఇప్పుడు ఆన్‌లైన్ ఆటల్ని సైతం ఒక కేంద్ర చట్టం కిందకు తేవడంతో విదేశాల నుంచి నడిచే చట్టవిరుద్ధ, దేశవిద్రోహ జూద వేదికల ముప్పును అరికట్టవచ్చు. అయితే, పరిమాణం, రిస్క్‌తో సంబంధం లేకుండా ఆన్‌లైన్ ఆటల్ని అందించే సైట్లు, మొబైల్ యాప్‌లు (ఇంటర్మీడియరీలు) అన్నిటినీ ఒకే గాట కట్టడంపై పునరాలోచించాలి. అంతర్జాతీయ సంస్థలు తమ సేవల్ని భారత్‌లో ఆరంభించడానికి ఇక్కడ ఆఫీసర్లను పెట్టుకోవడం ఎంత ఆచరణాత్మకమో చెప్పలేం. డబ్బుతో జూదంపై మరింత కఠిన నిబంధనలుండాలని తమిళనాడు కోరుతోంది. మరి రాష్ట్రాలు అదనపు షరతులు పెట్టవచ్చేమో స్పష్టత లేదు.

నిజానికి, కరోనాలో మనం వినోదాన్ని ఆస్వాదించే విధానం మారిపోయింది. ఓటీటీ ఛానల్స్ విస్తరణతో పాటు ఆన్‌లైన్ గేమింగ్ బాగా పెరిగింది. ఆన్‌లైన్ ఆటలపై వెచ్చించే సగటు సమయం కోవిడ్ ముందుతో పోలిస్తే, 65 శాతం హెచ్చింది. ఏకంగా 43 కోట్ల మందికి పైగా ఈ వర్చ్యువల్ గేమింగ్‌పై సమయం వెచ్చిస్తున్నారని లెక్క. కరోనాతో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా టెక్నాలజీని వాడి, డిజిటల్ తెరను వీక్షించే వ్యవధి పెరగడం తిప్పలు తెచ్చింది. యువతరానికి ఆన్‌లైన్ ఆట ఓ వ్యసనమై, రోజూ 6 నుంచి 8 గంటలు వెచ్చిస్తున్నారు. చదువు, మానవ సంబంధాలు, చివరకు ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతున్నాయి. గతంలో పబ్‌జీ, బ్లూ వేల్ ఛాలెంజ్ లాంటి ఆన్‌లైన్ గేమ్స్ హింస, ఆత్మహత్యలను ప్రేరేపించేసరికి, వాటిని నిషేధించాల్సి వచ్చిన సంగతి మరిచిపోలేం.

ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం గేమింగ్ వ్యసనాన్ని ఆరోగ్య సమస్యగా గుర్తించడం గమనార్హం. చైనా ఇప్పటికే ఈ ఆటల్ని 'మెదడుకు మత్తుమందు' అంటూ, 18 ఏళ్ళ లోపు పిల్లలు వారానికి 3 గంటలు మించి ఆడే వీల్లేకుండా చేసింది. భారత్‌లోనూ క్యాసినో లాగే ఆన్‌లైన్ ఆటల్లోనూ పిల్లలకు కనీస వయఃపరిమితి విధించవచ్చు. ముఖ్యంగా వీటి దుష్ఫలితాలపై తల్లితండ్రులు, అధ్యాపకులు పిల్లల్లో చైతన్యం తేవాలి. వచ్చే 2025 కల్లా 65.7 కోట్ల యూజర్లతో ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ రూ. 29 వేల కోట్లకు పైగా ఆదాయం తెస్తుంది. 15 వేల ఉ ద్యోగాలొస్తాయట. 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దే క్రమంలో ఆర్థిక అవకాశాలెన్ని ఉన్నా, ఈ ఆటలపై అదుపు లేకుంటే సామాజిక నష్టమూ ఎక్కువే. కాబట్టి పట్టువిడుపులతో పాలకుల నియంత్రణ చర్యలే శరణ్యం.

# సంక్రాంతికి అదనపు ఛార్జి లేకుండా 110 బస్సులు – డిపో మేనేజర్



**(వి న్యూస్ – మచిలీపట్నం )::** సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, మచిలీపట్టణం డిపో నుండి హైదరాబాద్,విశాఖపట్నం, బెంగళూరు తదితర నగరాలకుహొదాదాపు 110 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ పెద్దిరాజు పేర్కొన్నారు.హొప్రతి రోజు నడపబడుతున్న షెడ్యూల్ సర్వీస్ లకు అదనంగా ప్రయాణీకుల రద్దీని అనుసరించి సాధారణ చార్జీలతో అదనపు బస్సులు నడపనున్నామన్నారు. రాను పోను ప్రయాణమునకు ఏక కాలములో రిజర్వేషన్ చేసుకొనే వారికి దిగువ ప్రయాణఛార్జీలో 10 శాతం రాయితీ కల్పిస్తామన్నారు.హొఈ రాయితీ సౌకర్యం కోసం ఏపిఎస్ ఆర్టీసీ రిజర్వేషన్ ద్వారా కానీ ఆథరైజ్డ్ టికెట్ బుకింగ్ ఏజెంట్ ద్వారా కానీ బస్సు స్టేషన్ కౌంటర్లలో గాని అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం పొందవచ్చన్నారు.హొజనవరి 7వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఈ అదనపు సర్వీసులకు అడ్వాన్స్ రిజర్వేషన్ చేసుకొనవచ్చునన్నారు.హొప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా డిమాండ్ అనుసరించి మరిన్ని సర్వీసులు నడపనున్నామని ఆయన వివరించారు.హొకావున ప్రయాణీకులు సంస్థ కల్పిస్తున్న ఈ రాయితీ సౌకర్యమును వినియోగించుకొని తక్కువ చార్జీతో ప్రయాణించాలని డిపో మేనేజర్ వివరించారు.

# ఆయిల్ పామ్ రైతులకు లబ్ధిచేకూర్చే విధంగా ధరలను నిర్ణయిస్తాం – రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన రెడ్డి

**(విన్యూస్, విజయవాడ):** రైతులకు లబ్ధిచేకూర్చే విధంగా ఆయిల్ పామ్ ధరలను నిర్ణయిస్తామని రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్, ఆహారశుద్ధి శాఖామంత్రి కాకాని గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అమరావతి సచివాలయం రెండో బ్లాక్ లో ఆయిల్ పామ్ ఎఫ్.ఎఫ్.బి. ప్రైసింగ్ ఫార్ములా ఖరారు కమిటీ సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఆయిల్ పామ్ డెవలపర్స్ అండ్ ప్రాసెసర్స్ అసోషియేషన్ ప్రతినిధులు మరియు ఉద్యాన వన శాఖ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆయిల్ పామ్ రైతులకు లబ్ధిచేకూర్చే విధంగా జగనన్న ప్రభుత్వం పలు విప్లవాత్మక నిర్ణయాలను తీసుకుని అమలు చేయడం జరుగుచున్నదన్నారు. ఎన్నికలకు ముందు పాదయాత్రలో వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆయిల్ పామ్ రైతులకు ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు పర్చడం జరిగిందన్నారు. ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల్లో ఆయిల్ పామ్ ధరల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూర్తిగా రూపుమాపుతామని ఇచ్చిన హామీకి అనుగుణంగా ఆంధ్రా ఆయిల్ పామ్ రైతులకు రూ.84 కోట్ల మేర వ్యత్యాస ధరను చెల్లించడం జరిగిందన్నారు. అదే విధంగా ఆయిల్ ఎక్స్ ట్రాక్షన్ రేషియే శాతం ఎక్కడ ఎక్కువగా ఉంటే ఆ శాతాన్నే ఆంధ్రాలో కూడా అమలు పర్చుతామని ఇచ్చిన హామీనీ కూడా రాష్ట్రంలో అమలు పర్చడం జరుగుచున్నదన్నారు. ఫలితంగా గత ప్రభుత్వ హయాంలో టన్ను ఎఫ్.ఎఫ్.బి. ధర కేవలం రూ.7,600/– లు మాత్రమే ఉండగా, జగనన్న ప్రభుత్వం ప్రస్తుతం రూ.18,300/– లను రైతులకు చెల్లించడం జరుగుచున్నదన్నారు. గత ఆయిల్ ఇయర్ 2021 నవంబరు



1 ప్రారంభం నుండి 2022 అక్టోబరు 31 మగింపు వరకూ ఆయిల్ రికవరీ శాతాన్ని 19.22 గాను మరియు నట్స్ రికవరీ శాతాన్ని 10.25 గాను పరిగణిస్తూ రైతులకు ఆయిల్ పామ్ ధరలను చెల్లించడం జరుగుచున్నదన్నారు. అదే విధంగా ఈ ఏడాది ఆయిల్ ఇయర్ ప్రారంభం 2022 నవంబరు 1 నుండి 2023 అక్టోబరు 31 మగింపు వరకూ కూడా రైతులకు లబ్ధిచేకూర్చే విధంగా ఆయిల్ పామ్ ఎఫ్.ఎఫ్.బి. ప్రైసింగ్ ఫార్ములా ను ఖరారు చేస్తామని మంత్రి తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని తీసేసిన నేపథ్యంలో ఆయిల్ పామ్ ధరలు కాస్త తగ్గముఖం పట్టినప్పటికీ రాష్ట్రంలో ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలు ఏమాత్రం దెబ్బతిన కుండా రాష్ట్ర ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

సమావేశం ప్రారంభంలో రాష్ట్ర ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మరియు ఆయిల్ పామ్ డెవలపర్స్ అండ్ ప్రాసెసర్స్ అసోషియేషన్ ప్రతినిధులు వారి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చి వాటన్నింటినీ పరిష్కరించే విధంగా ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర ఉద్యాన వన శాఖ కమిషనర్ డా.ఎస్.ఎస్.శ్రీధర్, ఏ.పి.ఆయిల్ ఫెడ్ వి.సి. మరియు ఎం.డి. బాబురావు, రాష్ట్ర ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బొబ్బా వీర రాఘవ రావు, జనరల్ సెక్రటరీ వి.రంగారావు, జాతీయ ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ క్రాంతి కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# చైనాకు చమురు కావాలి.. తాలిబన్లకు నిధులు కావాలి..

**ఆఫ్ఘనిస్థాన్ :** తాలిబన్లు తొలిసారి ఓ అంతర్జాతీయ ఒప్పందం చేసుకున్నారు. అసలు తాలిబన్లను గుర్తించడానికే ప్రపంచదేశాలు ఇష్టపడని సమయంలో చైనా సాయంతోనే ఇది సాధ్యమైంది. అఫ్ఘానిస్థాన్ భూభాగంలో నిక్షిప్తమైన ట్రిలియన్ డాలర్ల విలువైన ఖనిజాలపై చైనా ఎప్పటి నుంచో కన్నేసింది. వాటిని వెలికి తీయడానికి తాజాగా తొలి అడుగు వేసింది. చైనాకు చెందిన షింజియాంగ్ సెంట్రల్ ఏషియా పెట్రోలియం అండ్ గ్యాస్ కంపెనీతో నిన్న150 మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాన్ని చేసుకొంది. దీని ప్రకారం అము నదీ పరీవాహక ప్రాంతంలో చైనా కంపెనీ చమురును వెలికి తీయనుంది. ఈ డీల్ ద్వారా నాలుగు వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో చమురు అన్వేషణ, వెలికితీత జరుగుతాయి. దాదాపు 3,000 మంది అఫ్గాన్ వాసులకు ఉద్యోగాలు వస్తాయని చెబుతున్నారు. ఈ ఒప్పందం కింద చేపట్టే చమురు ప్రాజెక్టులో తాలిబన్లకు 20శాతం వాటా లభిస్తుంది. దీనిని 75శాతం వరకు పెంచుకొనే అవకాశం ఉంది.

ఈ ఒప్పందంపై తాలిబన్ షాబుద్దీన్ దిలావర్ మాట్లాడుతూ వచ్చే మూడేళ్లలో చైనా నుంచి 540 మిలియన్ డాలర్ల వరకు పెట్టుబడుల రూపంలో రావొచ్చని అంచనా వేస్తున్నాట్లు పేర్కొన్నారు. ఈ ఒప్పందంపై చైనా రాయబారి వాంగ్ మాట్లాడుతూ భవిష్యత్తులో అఫ్గానిస్థాన్‌తో ద్వైపాక్షిక అభివృద్ధికి ఇది శుభారంభం అని తెలిపారు. అఫ్గాన్ చట్టాలనుహొపూర్తిగా పాటించాలని ఈ సందర్భంగా చైనా కంపెనీకి ఆయన సూచించారు. కాంట్రాక్టుకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలన్నారు. గతంలో పౌర ప్రభుత్వం ఉన్న సమయంలో అము దరియా బేసిన్‌లో చమురు ఉత్పత్తిపై ఒక అఫ్గాన్ కంపెనీతో చైనా ప్రభుత్వ రంగ పెట్రోలియం కార్పొరేషన్ సంతకం చేసింది. కానీ, తాలిబన్లు అధికారంలోకి వచ్చాక ఆ ఒప్పందాన్ని రద్దు చేసినట్లు తాజాగా ప్రకటించారు. కొత్త ఒప్పందం కింద వెలికి తీసిన చమురును అఫ్గానిస్థాన్‌లోనే ప్రాసెసింగ్ చేస్తారు. చైనాలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ కంపెనీ తాలిబన్లతో ఒప్పందం చేసుకొనే సాహసం చేయదన్న విషయం తెలిసిందే.

# రెండో ఏడాది కూడా దేశ స్థాయిలో అవార్డు పొందిన బ్లోసీమ్స్‌హొ ప్లే స్కూల



**(విన్యూస్ – మచిలీపట్నం):** మచిలీపట్నంకు చెందిన బ్లోసేమ్స్‌హొబిజీ బడ్స్ ప్లే స్కూల్ దేశ వ్యాప్తంగాహొగ ప్లే స్కూళ్లల్లోహొబెస్ట్ ప్లే స్కూల్ గ అవార్డు సాదించింది. వరుసగా రెండో ఏడాది కూడా ఆ అవార్డు సాధించడం విశేషం. బ్రెయిన్ ఫీల్డ్ అనే జాతీయ సంస్థ దేశ వ్యాప్తంగాహొప్లే స్కూళ్లపై సెర్వే చేసి ఉత్తమ ప్లే స్కూళ్లనుహొప్రకటించింది. టాప్ 100, టాప్ 500 ప్లే స్కూళ్ల విభాగంలో ప్లే స్కూళ్లహొవివరాలు ప్రకటించింది. ఈ క్రమంలో టాప్ 100లో మచిలీపట్నంలో అచ్యుత కన్య నిర్వహిస్తోన్న బ్లోసేమ్స్‌హొబిజీ బడ్స్ ప్లే స్కూల్ టాప్ 100లో స్థానం సాధించిహొఅవార్డు పొందింది. వరుసగా రెండో ఏడాది కూడా కన్య అవార్డు సాదించడం పట్ల నగర ప్రముఖులు పలువురు ఆమెను అభినందించారు.

# మహిళ పై అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి జైలు శిక్ష

**(వి న్యూస్ మచిలీపట్నం):** మహిళ పై అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి జైలు శిక్ష మహిళ పై అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి జైలు శిక్షని న్యాయమూర్తి డా.షేక్ మొహమ్మద్ పైజుల్లా శిక్ష విధించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రాసిక్యూషన్ కదనం ప్రకారం నిందితుడు గుడివాడ తాలూకా పాత చౌటిపల్లి గ్రామం నకు చెందిన వ్యక్తి . 2021 మార్చి 11 న అదే గ్రామానికి చెందిన ఒంటరిగా నివసిస్తున్న 75 సం వృద్ధురాలు ఇంటికి వెళ్ళి మంచినీరు కావాలనే నెపం తో ఇంటిలోనికి ప్రవేశించి ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయమై ఆ వృద్దురాలు గుడివాడ తాలూకా పోలీసువారికి ఫిర్యాదు చేయగా సదరు ఎస్ ఐ వై. వి. వి. సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఐ పి సి. 450, 376 గా రిపోర్టు ఫైల్ చేయగా సదరు నిందితుడు 9వ అదనపు జిల్లా కోర్టు లో విచారణ చేయగా ప్రాసిక్యూషన్ 10 మంది సాక్షులను విచారించారు. ఈ విచారణకు జిల్లా ఎస్ పి , ఏ పి పి. వెంకన్నబాబు కు సహకరించగా కోర్టు కానిస్టేబుల్ సి హెచ్. శ్రీనివాసరావు సాక్ష్యాలను నకాలంలో హజరుకై కృషిచేయగా నిందితుడి పై నేరం బుజువు కావడంతో నిందితుడికి 5 సం కారాగార శిక్ష , జరిమానా విధిస్తూ న్యాయమూర్తి డా.షేక్ మొహమ్మద్ పైజుల్లా తీర్పు చెప్పారు.

# పారదర్శక పాలనే మన ప్రభుత్వ లక్ష్యం : రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు



**(విన్యూస్, విజయవాడ):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన అందిస్తోందని రెవెన్యూ శాఖలో చేపట్టిన సంస్కరణలు సత్ ఫలితాలను ఇవ్వడం ఇందుకు నిదర్శనం అని భూముల రీసర్వే విధానం ద్వారా గత 70 ఏళ్ళగా ఎవరూ చేయని సహాసం చేసి రీసర్వే ద్వారా ఇంటి స్థలాలు 22ఏ చుక్కల భూముల వివాధాలను పరిష్కరించగలిగామని ఇదే విధానాన్ని కొనసాగించి ప్రజలకు సుపరిపాలన అందించడంలో రెవెన్యూ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు తెలిపారు.

విజయవాడ లెమన్ ట్రీ పార్క్ హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన కోస్తాంధ్ర జిల్లాలకు చెందిన రెవెన్యూ అధికారుల ప్రాంతీయ సదస్సుకు మంత్రి ధర్మానప్రసాద్‌రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సదస్సులో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం (రీసర్వే), ఇళ్ల పట్టాల పంపిణీ, 22ఏ కేసులు, చుక్కల భూముల వివాధాలు, సాదా బైనమా, ఆర్‌వోఆర్, ఆర్‌వోఎఫ్ఆర్ పట్టా, నాలా, ఆక్రమణ భూముల క్రమబద్దీకరణ, ఆనాదీన భూములు, ఇ–పంట తదితర అంశాలపై సదస్సులో చర్చించి మరింత సమర్ధవంతంగా రెవెన్యూ సేవలను ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఏదేశమైనా.. రాష్ట్రమైనా... ఏ ప్రాంతమైనా.... అభివృద్ధి చెందాలంటే ఆయా ప్రాంతాల భూముల వినియోగంపై ఆధారపడి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖకు రెవెన్యూ శాఖ తల్లిలాంటిదన్ని ప్రభుత్వ శాఖలకు అవసరమైన భూములను, రెవెన్యూను సమకూర్చడం ద్వారా రెవెన్యూ శాఖ తన భాధ్యతను భుజాన వేసుకుంటుందన్నారు. ప్రభుత్వ అవసరాలు, లక్ష్యాలు, విధానాలను చేరువ చేసేందుకు రెవెన్యూ శాఖాధికారులు సమిష్టి కృషి ద్వారానే సాధ్యపడుతుందన్నారు. రెవెన్యూ శాఖకు జవసత్వాలను తీసుకువచ్చి సంస్కరణలను చేపట్టడం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ప్రజల అవసరాలను తీర్చాలన్నదే ఏకైక లక్ష్యాంగా పని చేద్దామని మంత్రి తెలిపారు. భూముల రీసర్వే ప్రక్రియ సహసోపేతమైన నిర్ణయమన్నారు. ఎన్నో ఏళ్ళగా ప్రజలు ఎదుర్కొటున్న భూముల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూముల రీసర్వే ఇంటి స్థలాల పంపిణీ, 22 ఏ వివాధాలు, చుక్కల భూముల వివాధాలు, సాదా బైనమా, ఆర్‌వోఆర్ చట్టం, మ్యూటేషన్‌ల పరిష్కారంలో జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, తీసుకున్న చర్యలు అభినందనీయమన్నారు. ఆపరిష్కృతంగా ఉన్న భూ వివాధాలను పరిష్కరించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలవారికి సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నామని 32 లక్షల మంది లబ్దిదారులకు ఇండ్ల పట్టాలను అందించగలిగామని ఇందుకు దాదాపు 12 వేల కోట్లకు పైగా భూముల సేకరించేందుకు చెల్లించామన్నారు. ఇంటువంటి మహత్తరమైన కార్యక్రమంలో భాగస్వామ్యులు అయిన రెవెన్యూ అధికారులు, సిబ్బందిని అభినందిస్తున్నానని మంత్రి తెలిపారు. అసైన్డ్ భూములపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక కమిటీని నియమించడం జరిగిందని ఇతర రాష్ట్రాలలో అసైన్డ్ భూములపై తీసుకున్న చర్యలను కమిటీ అధ్యయనం చేసి నివేధిక సమర్పిస్తుందని అనంతరం అసైన్డ్ భూములపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ఇకపై ప్రతీ గ్రామ, వార్డు, సచివాలయం ఒక రిజిస్ట్రార్ కార్యాలయంగా మారబోతుందన్నారు. తద్వారా భూముల రిజిస్ట్రేషన్‌లో మరింత పారదర్శకమైన సేవలందించడమనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వెబ్‌ల్యాండ్ ఎంట్రీలపై గతంలో కొన్ని విమర్శలు వచ్చేవని ప్రాధాన్యత ఉన్న శాఖపై విమర్శలు వస్తాయని అయితే రిజిస్ట్రేషన్ అయిన రోజే ఆటోమ్యూటేషన్ అయ్యేలా చర్యలు తీసుకుని విమర్శలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంస్కరణల ఫలితాలను ప్రజలకు అందించడంలో రెవెన్యూ అధికారులు మరింత కృషి చేయాలన్నారు. రెవెన్యూ శాఖలో ఆధునాతన సాంకేతిక విధానాన్ని అవలంభించి భూముల రీసర్వే ప్రక్రియను చేపట్టి దాదాపు పూర్తి చేసే దిశలో జిల్లా కలెక్టర్లు వేస్తున్న అడుగులు ఎంతగానో మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. సంస్కరణలో భాగంగా పరిపాలన వికేంద్రీకరణ చేయాలని గతంలో ఎన్నో ప్రభుత్వాలు కేవలం మాటలకే పరిమితం అయ్యాయని అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలను తీసుకువచ్చి ప్రజల ముంగిటకే పారదర్శక పాలనను తీసుకువచ్చారని ప్రజలు ఈ విధానాన్ని ఎంతగానో స్వాగతిస్తున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ పై మరింత పర్యవేక్షణ చేసి సమర్ధవంతమైన రెవెన్యూ సేవలను ప్రజలకు అందించడంలో రెవెన్యూ అధికారులు కృషి చేయాలని మంత్రి ధర్మానప్రసాదరావు కోరారు.

# బాధితురాలిని పరామర్శించిన జనసేన నాయకులు



**(వి న్యూస్ అవనిగడ్డ):** గురువారం రాత్రి కోడూరు లో విధులు ముగించుకుని మహిళ మందపాకల లోని తన ఇంటికి తిరిగి వెళ్ళు సమయంలో దారి కాచి, అత్యాచార యత్నానికి ప్రయత్నించిన వ్యక్తిని అరెస్ట్ చేసి, కఠిన శిక్ష పడేలా చేయాలని అవనిగడ్డ జనసేన నాయకులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. అవనిగడ్డ లోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితురాలిని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు తదితర నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు. తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఇలాంటి సంస్కృతి దివిసీమ లో లేదని, ఈ కేసులో ముద్దాయిగా పేర్కొన బడిన వ్యక్తికి కఠిన శిక్ష పడేలా చేస్తే, బాధిత మహిళ తో పాటు మిగిలిన వారు కూడా ధైర్యంగా దైనందిన కార్యక్రమాల్లో పాల్గొనగలరని చెప్పారు. ఈ సందర్భంగా బాధిత మహిళ చూపించిన తెగువ, ధైర్యాన్ని మెచ్చుకున్నారు. అందరూ మహిళలు ఇలానే ధైర్య సాహసాలు చూపించి ఇలాంటి ఘటనలు నుండి బయట పడాలని సూచించారు.

# అమ్మ వికలాంగుల, వృద్ధుల ఆశ్రమం ప్రారంభం






**(వి న్యూస్ పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలోని గవర్నమెంట్ కాలేజీ ఎదురు రసూల్ పేట నందు అమ్మ వికలాంగుల, వృద్ధుల ఆశ్రమం నిర్వాహకురాలు షేక్ దరియాబీ నూతనంగా ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి గుంటూరు పట్టణానికి చెందిన అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి, ముప్పన వెంకటేశ్వర్లు బీసీ కళా మండలి రాష్ట్ర కార్యదర్శి, ఈ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు వికలాంగులకు ఉపయోగపడే వీల్ చైర్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అన్నవరపు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ మనసున్న వారిని ఆ దేవుడి దీవించాలి మనందరం సహకరించాలి. చుట్టుపక్కల ఉన్నటువంటి వృద్ధులందరినీ ఈ ఆశ్రమాలలో చేర్పించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలందరికీ ఈ ఆశ్రమం ప్రారంభిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ ఫౌండేషన్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండి రామిరెడ్డి మాజీ సర్పంచ్ కామేపల్లి బ్రాహ్మణపల్లి గరే నాగేశ్వరరావు 21 వ వార్డు కౌన్సిలర్ తో పాటు ఫౌండేషన్ సెక్రటరీ షేక్ మస్తాన్ బి, గొల్ల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


V స్మార్ట్ యాడ్స్

**Insurance**

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**LOANS**

HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

**వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..**
----------
సంప్రదించండి 9848667347

**LOANS**

పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

**మస్కిటో డోర్స్&విండోస్**

చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

**తక్కువధరకే ప్రకటనలు**

ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**LOANS**

BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT : 9491624334

**అమ్మబడును**

మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం








**వంట మనిషి కావలెను**

మచిలీపట్నం జల్దువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205











# చంద్రబాబు పై తమ్మినేని సీతారాం చేసిన వ్యాఖ్యలు దిగజారుడుతనానికి నిదర్శనం : వీరాబత్తిన



**(వి న్యూస్, కైకలూరు) :** ఆంధ్రప్రదేశ్ స్పీకర్ తమ్మినేని సీతారాం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సైకిల్ గుర్తుని తెలుగుదేశం పార్టీని అగౌరపరిచిన తీరు తన దిగజారుడుతనానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ అన్నారు. తమ్మినేని సీతారామ్ నందమూరి తారక రామారావు పార్టీ పెట్టకపోతే నువ్వు ఈ రాష్ట్ర ప్రజలకు తెలిసే వాడివి కాదని గతంలో మంత్రి గా,ఈ స్థానంలో ఉన్నావు అంటే దానికి కారణం తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు. నీకు రాజకీయ బిక్ష పెట్టిందే తెలుగుదేశం పార్టీ అది మరిచి తెలుగుదేశం పార్టీని విమర్శిస్తున్నావా అని ప్రశ్నించారు. రాష్ట్ర శాసనసభ అగౌరపరిచే విధంగా వ్యవహరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారామ్ . గౌరవప్రద స్థానంలో ఉండి వెకిలి చేష్టలతో రాజకీయాలు మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుతున్నారని వచ్చే ఎన్నికలలో వైసీపీ పార్టీ కి జగన్ రెడ్డి కి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. తమ్మినేని జగన్ రెడ్డి ప్రభుత్వం లో పేదల సంక్షేమం కోసం నవరత్నాలు పేరుతో పేదవారిని మోసం చేస్తుంటే మీ ముఖ్యమంత్రిని ప్రశ్నించే దమ్ము మీకుందా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి జగన్ రెడ్డి అనుచరులు శని గ్రహాల్లో పట్టుకున్నారని చంద్రబాబు , సభలకు వస్తున్న ప్రజాదరణను చూసి భయాందోళనలో ఈ వైసీపీ ప్రభుత్వం ఉంది అని అన్నారు. వైసిపి కి 2024 ఎన్నికలే ఆఖరి పయనం అని విమర్శించారు. హోరాష్ట్ర ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలు గవర్నర్ ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని,చంద్రబాబు ని విమర్శించే స్థాయి తమ్మినేని సీతారాం కి లేదని వీరందరి చేష్టలు రాష్ట్రంలో ప్రజలంతా గమనిస్తున్నారని త్వరలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# సిఐడి కేసుల ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కోట



**(వి న్యూస్ మచిలీపట్నం):** ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా మచిలీపట్నం కోర్టు లో సిఐడి కేసుల కొరకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా మచిలీపట్నంకు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది కోట మెహర్ ప్రసాద్ నియమింపబడినారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, మాజీ మంత్రి, బందరు శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య (నాని) కి న్యాయవాది కోట మెహర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేయగా, మచిలీపట్నం బార్ అసోసియేషన్ లో పలువురు సీనియర్ , జూనియర్ న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు కోట మెహర్ ప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు. ప్రముఖ సీనియర్ న్యాయవాదులు, ఆకునూరి నారాయణరావు , కాళీపట్నం సుందర రామమూర్తి వద్ద జూనియర్ న్యాయవాదిగా కోట మెహర్ ప్రసాద్ అనుభవం గడించి 33 సంవత్సరాలుగా మచిలీపట్నం జిల్లా కోర్టులో న్యాయవాదిగా పని చేయుచున్నారు.

# రబీలో రైతులు ఈక్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలి.మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్



**(వి న్యూస్ పిడుగురాళ్ల) :** పిడుగురాళ్ల మండలంలోని రబీలో ప్రతి ఒక్క రైతు ఈక్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలని పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్ సూచించారు. శుక్రవారం మాచవరం రైతు భరోసా కేంద్రంలో నిర్వహించిన ఆగ్రో అడ్వైజర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంకాయల రమేష్ మాట్లాడుతూ దాన్యం కొనుగోలు పై ధాన్యం తేమ శాతం ఆయన పరిశీలించారు ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం , కేవైసీ రైతులు తప్పనిసరిగా చేయించాలన్నారు. రైతుల సమస్యలపై మార్కెట్ యార్డు ఎల్లప్పుడూ స్పందిస్తుందని వారి సమస్యలను పరిష్కరిస్తుందని రమేష్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ జానీ, అగ్రికల్చర్ కరుణ కుమారి, విజయ రాణి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# రబీలో రైతులు ఈక్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్







**(వి న్యూస్ పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల మండలంలోని రబీలో ప్రతి ఒక్క రైతు ఈక్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలని పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్ సూచించారు. శుక్రవారం మాచవరం రైతు భరోసా కేంద్రంలో నిర్వహించిన ఆగ్రో అడ్వైజర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంకాయల రమేష్ మాట్లాడుతూ దాన్యం కొనుగోలు పై ధాన్యం తేమ శాతం ఆయన పరిశీలించారు ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం , కేవైసీ రైతులు తప్పనిసరిగా చేయించాలన్నారు. రైతుల సమస్యలపై మార్కెట్ యార్డు ఎల్లప్పుడూ స్పందిస్తుందని వారి సమస్యలను పరిష్కరిస్తుందని రమేష్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ జానీ, అగ్రికల్చర్ కరుణ కుమారి, విజయ రాణి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ ఫార్మసీ కౌన్సిల్‌లోకి విజ్ఞాన్ ఫార్మసీ అధ్యాపకురాలు



**(వి న్యూస్ చేబ్రోలు):** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో అధ్యాపకురాలైన ప్రొఫెసర్ పులిపాటి సౌజన్య ఏపీ ఫార్మసీ కౌన్సిల్‌లో నామినేటెడ్ మెంబర్‌గా ఎంపికయ్యిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ ఔషధ రంగాన్ని పరీక్షించి, పరిరక్షించే భారత ఫార్మసీ కౌన్సిల్ అనుసంధానంగా నడిచే ఏపీ ఫార్మసీ కౌన్సిల్ విభాగంలో సభ్యులుగా డాక్టర్ పులిపాటి సౌజన్యని నామినేటెడ్ మెంబర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టీ.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారని తెలియజేసారు. ఆమె 16 ఏళ్లుగా విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలలో అధ్యాపకురాలిగా సేవలందిస్తున్నారని కొనియాడారు. ఫార్మసీ విద్యకు ఆమె పరిశోధనలతో పాటు ప్రచురించిన మ్యాగజైన్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ పదవిలో 5 సంవత్సరాల పాటు పనిచేసే అవకాశం ఇచ్చిందన్నారు. నామినేటెడ్ మెంబర్‌గా ఎంపికైన పులిపాటి సౌజన్యను ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# ఉదయగిరి బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు



**(వి న్యూస్ ఉదయగిరి):** క్రీడలు మనిషికి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర సౌజన్యంతో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయగిరి లోని..... కాలేజ్ నందు ఉదయగిరి బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు జరిగాయి. వాలీబాల్, కోకో, 100 మీటరు పరుగు పందెం, షాట్ పుట్ పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు ఆట, పాటల్లో చురుకుగా ఉండడం వల్ల మెదడు సరిగ్గా పనిచేస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ యువత అన్ని రంగల్లో ముందుండాలి. ముఖ్యంగా ఆటలలో గెలుపు ఓటములు తేడాలేకుండా చురుకుగా పాల్గొనాలని వివరించారు. ఈకార్యక్రమంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీమోహన్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ ఎమ్.రమేష్, పి.రాజు, ఓంకారం శివ సాయి కుమార్ రాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక శాఖ అనుమతులపై అలసత్వం..... ముడుపుల మత్తులో జోగుతూ సాధారణ ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్న అధికారులు..




**(వి న్యూస్ కైకలూరు):** స్థానిక కైకలూరు మండల కేంద్రంలోని పుట్టగొడుగుల్లాగా వెలుస్తున్న బహుళ అంతస్తుల భవనాలకు ఎటువంటి అగ్నిమాపక శాఖ అనుమతులు లేకుండానే నిర్మిస్తున్నారని స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో సంబంధిత అధికారులు ముడుపుల మత్తులో జోగుతూ బహుళ అంతస్తులు నిర్మాణం వైపు కన్నెత్తి కూడా చూడడం లేదనేది పలువురు సామాజిక కార్యకర్తల విమర్శగా తెలియ వచ్చింది. ఈ క్రమంలోనే స్థానిక నేతి కొట్టు సందులోని జవ్వాజి వెంకట శ్రీనివాస్ అనే ఒక బడా బాబు ఎటువంటి అగ్నిమాపక శాఖ అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు నిర్మించడం జరిగింది. దీనికి అంతటికి కారణం సంబంధిత అధికారులు ముడుపులు మత్తులో జోగడమే అని పలువురు విమర్శకులు విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు . అదేవిధంగా ముడుపుల మత్తులో జోగుతున్న అధికారులు, స్థానిక ప్రజల ప్రాణాలు ఏ విధంగా ఫణంగా పెడతారని పలువురు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా సాధారణ గృహానికి అనుమతులు తీసుకుని, అదే భవనంలో యదేచ్ఛగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలియ వచ్చింది. మరియు ఇదిలా ఉంటే అక్రమ కట్టడాలుగా ధ్రువీకరిస్తూ స్థానిక పంచాయతీ వారు నోటీసులు జారీ చేసినప్పటికీ, ఎటువంటి ఉలుకు పలుకు లేదన్నది విశ్వసనీయ సమాచారంగా తెలియ వచ్చింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇటువంటి బడా బాబుల బహుళ అంతస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# హనుమాన్ జంక్షన్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతములు



**(వి న్యూస్ హనుమాన్ జంక్షన్):** హనుమాన్ జంక్షన్ లోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పుష్య మాస శుద్ధ పౌర్ణమినీ పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ఏర్పాటు చేశారు. సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతముల్లో 54 మంది దంపతులు ఈ వ్రతంలో పాల్గొన్నారు. వ్రతంలో కూర్చునే భక్తులకు వ్రతానికి కావలసిన పూజా సామాగ్రి దేవాలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు, అరుణ అందించారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయ అర్చకులు చక్రవధానుల సీతారామాచార్యులు నిర్వహించారు. ఈ వ్రతానికి కావలసిన పూజా సామాగ్రిని అందించిన కాకాని బాబు అరుణ లను భక్తులు అభినందించారు. దేవాలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో పంచామృతములు పండ్ల రసములతో అభిషేకం



**(వి న్యూస్ మచిలీపట్నం):** మచిలీపట్నం బచ్చుపేట లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ఉదయం మూలవర్లకు పంచామృతములు పండ్ల రసములతో అభిషేకం జరిగింది. ఈ కార్యక్రమంనకు ధర్మకర్తల మండలి సభ్యులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి అభిషేక జలం తీర్థంగా తీసుకొని నారు. మధ్యాహ్నం మూడు గంటలకు శ్రీ స్వామివారి దేవస్థానం నుండి బుట్టాయిపేట కోట తుళ్ళ సెంటర్ కోనేరు సెంటర్ మీదుగా రేవతి సెంటర్ నుండి దేవస్థానం వరకు భక్తులు శుక్రవారం జరగబోవు పుష్పయాగము పూల బుట్టలతో శోభాయాత్రకు అత్యంత శోభ కల్పించినారు. దేవస్థానం కు శ్రీ స్వామివారి యాత్ర చేరిన పెదప శ్రీ స్వామివారి శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం పుష్పయాగం మొదలు అయినది. ఈ కార్యక్రమమునకు కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ చంద్రశేఖర్ , దంపతులు శ్రీ స్వామివారిని దర్శించుకుని తరించినారు. శ్రీ స్వామివారి కల్యాణ మండపంలో శుక్రవారం శ్రీ వేంకటేశ్వర భక్తమండలి ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలతో శ్లోకముల పోటీలు నిర్వహించిన పోటీలలో విజేతలకు శ్రీ వైస్ ఛాన్సర్ , చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నింటితో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అత్యంత శోభాయమానంగా, భక్తుల గోవింద నామ స్మరణలతో అలరారింది.

# నెల్లూరు రవీంద్ర భారతి 44 స్వర్ణపతకాల విజయోత్సవం



**(వి న్యూస్ మచిలీపట్నం):** స్థానిక సుకర్లాబాద్ లోని నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్ నందు జాతీయ స్థాయిలో జరిగిన సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను ఎం ఎల్ ఏ పేర్ని నాని స్కూలుకు విచ్చేసి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులతో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను గురించి ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జి ఎం శివారెడ్డి , డీన్ శ్రీకాంత్ , ప్రిన్సిపాల్ హరిణి పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

# హనుమాన్ జంక్షన్ లో ఉచిత హెూమియో మెగా మెడికల్ క్యాంపు



**(వి న్యూస్ హనుమాన్ జంక్షన్):** అన్నపూర్ణ మల్టీ స్పెషాలిటీ హెూమియో క్లినిక్ గుడివాడ వారి సహకారంతో డాక్టర్ శ్రీకృష్ణ యాదవ్, డాక్టర్ పి శ్రీవిద్య 100 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. హిందూ ధర్మ పీఠం అన్నదాన సంఘం మరియు సేవా సదనం, సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి ఆధ్వర్యంలో నిర్వహించబడిన హెూమియో ఉచిత మెగా మెడికల్ క్యాంపు ను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కోటా సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి ద్వారా సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడంతోపాటు హనుమాన్ జంక్షన్ లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు ప్రచార సమితి ద్వారా నిర్వహించడం జరిగిందని, మెడికల్ క్యాంపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, హిందూ ధర్మ పీఠం అధికార ప్రతినిధి పొట్లూరి సత్య ఫణీంద్ర, పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ, ప్రచార సమితి ఉపాధ్యక్షులు కలపాల రాజేష్, కార్యదర్శి కొక్కిలిగడ్డ రాజు, ట్రెజరర్ కోట సునీత, కోఆర్డినేటర్ కోట చైతన్య, మండల కార్యవర్గ సభ్యులు కాంపాటి ప్రసాద్, ధారవతు రాజగోపాల్, సభ్యులు రాజా రమేష్, ఆకుల రాము, ఆదివిష్ణు సుధారాణి, చెరుకూరి స్వర్ణకుమారి, కోట లత, నూకల బాలాజీ, కోట ప్రకాష్, మట్ట ప్రసాద్, కోట శిరోమణి, కోట ఆమని, ఎలమంచిలి శ్రీరామమూర్తి, అక్కినేని రాఘవేంద్రరావు, కల్లేపల్లి నారాయణరావు, ఎన్ వి ఫణేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ కలిసిన రాజా



**(వి న్యూస్ మచిలీపట్నం):** ఆంధ్రప్రదేశ్ లో శిష్టకరణం కులానికి సంబంధించి బిసి ధ్రువీకరణ పత్రాలు రాష్ట్రం లోని 26 జిల్లాలో కొన్ని జిల్లాలు ఇవ్వడం లేదు ముఖ్యంగా రాయలసీమ సంబంధించి కొన్నిహెూమండల ఆఫీసులో ఈ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని రాష్ట్ర శిష్టకరణ తెలుగుదేశం రాష్ట్ర కన్వీనర్ అక్క మహంతి రాజా పేర్కొన్నారు. రాజా మాట్లాడుతూ ఆ ఇంటి పేరు సంబంధించిన సర్టిఫికెట్ గాని లేక రాష్ట్ర జిల్లా పట్టణ రిజిస్టర్ కమిటీలు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలు . సంబంధిత అధికారులకు ఆధారాలు చూపిన ఎడల వారికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వవలసిందిగా ఆంధ్ర రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ రిటైర్డ్ జడ్జి. అంబటి శంకర్ నారాయణ ని కోరారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల కార్యదర్శి నెంబర్ పి మాధవి లత , ఆల్ ఇండియా శిష్ట కరణం కోశాధికారి గుమ్మా ఉమా శంకర్,డి నరేంద్ర , అక్క మహంతి ఓం. మొదలగు వారు పాల్గొన్నారు.

# జాతీయ బ్యాట్మెంటన్ క్రీడకు ఎంపికైన కలిదిండి విద్యార్థి..




**(వి న్యూస్ కలిదిండి) :** స్థానిక కలిదిండి గ్రామానికి చెందిన, మీగడ వేణుగోపాల్ తనయుడు మీగడ దామోదర్ చందు, ఈనెల 3 తారీఖు నుండి 5వ తారీఖు వరకు విశాఖపట్నంలో జరిగినటువంటి ,ఆంధ్రప్రదేశ్ 66వ పాఠశాల క్రీడల ఫెడరేషన్ నందు పాల్గొని ,ప్రతిభ కనబరిచి తదుపరి జాతీయ స్థాయికి అర్హత సాధించినట్లు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అతనిని గ్రామ పెద్దలు ,పలువురు సామాజిక కార్యకర్తలు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించడం జరిగింది.

**Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279**